K&R RAIL Engineering Ltd.
(Formerly Known as AXIS RAIL INDIA LIMITED)
CIN: L45200AP1983PLC082576

Corporate office
12-5-34 35/1, Vijaypuri
South Lallaguda
Secunderabad - 500 017,
Telangana, INDIA.

+91 40 27017617
+91 40 27000499
+91 40 27017660
+91 40 27001295
kraengineering@gmail.com

To, **Date: 16/08/2021**
BSE Limited
Deputy General Manager
Corporate Relationship Department
l51 Floor, New Trading Ring,
Rotunda Building, P.J.Towers,
Dalal Street,
Mumbai-400 00 I

**Sub: Compliance under Regulation 47 of the SEBl {Listing. Obligations and Disclosure Requirements) Regulations, 2015 (hereinafter referred to as 'Listing Regulations')**

Dear Sir/Madam,

Pursuant to Regulation 47 of the Listing Regulations, please find enclosed copies of newspaper notices informing about the meeting of Board of Directors of the Company to be held on Friday, August 13th 2021, at 11.00 A.M. published in the newspapers .

This is for your information and record.

**Yours faithfully,**
**For & on Behalf of K&R RAIL ENGINEERING LIMITED**
**(Formerly known as Axis Rail India Limited)**

16-08-2021

X Yavanika

Yavanika

Signed by: YAVANIKA SINGH

**Yavanika Singh**
**Company Secretary**

RNI.NO.APTEL/2012/47548

### పావగడ శనీశ్వరుడి ఆలయంలో పూజలు రద్దు!

పావగడ, ఆగస్టు 14: కరోనా మహమ్మారి వల్ల మూడో విడత దేశ వ్యాప్తంగా విజృంభిస్తుండటంతో పావగడ శనీశ్వరస్వామి ఆలయంలో శ్రావణ మాస ప్రత్యేక పూజలు రద్దు చేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ తెలియజేశారు. ప్రతి శ్రావణ మాసంలో భక్తులు విశేష సంఖ్యలో శనీశ్వరస్వామి ఆలయానికి కర్ణాటక, ఆంధ్ర, తమిళనాడు రాష్ట్రాల నుంచి తరలి వచ్చేవారని అయితే కరోనా విజృంభిస్తుండటం వల్ల వాటిని అరికట్టేందుకు శుక్ర, శని, ఆదివారాల్లో విశేష పూజలు రద్దు చేసినట్లు ఆయన తెలిపారు.

# మెగాజ్యోతి

తెలుగు దినపత్రిక

రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న రాజకీయ సామాజిక తెలుగు దినపత్రిక

### స్టాలిన్ ప్రభుత్వం కీలక నిర్ణయం

చెన్నై: తమిళనాడు ప్రభుత్వం తమ రాష్ట్రంలోని పలు దేవాలయాల్లో అన్ని కులాలకు చెందిన వ్యక్తులను అర్చకులుగా నియమించింది. మొత్తం 24 మందికి సీఎం స్టాలిన్ శనివారం నియామక ఉత్తర్వులు ఇచ్చారు. అర్చకులుగా నియమితులైన వారు పూర్తి స్థాయి శిక్షణ పొందిన తర్వాతే విధుల్లో చేరారని ప్రభుత్వం వెల్లడించింది. అన్ని కులాల వారికి దేవాలయ అర్చకుల విధుల్లో భాగం కల్పిస్తామని సీఎం స్టాలిన్ ఇచ్చిన ఎన్నిక హామీ దీంతో నెరవేరినట్లయింది.

హైదరాబాద్ | సంపుటి: 09 | సంచిక:295 | MEGA JYOTHI Telugu Daily | ఆదివారం, ఆగస్టు 15, 2021 | పేజీలు:8 | వెల : రూ.1-00

## 27 మందికి పోలీస్ పతకాలు

హైదరాబాద్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర హోం శాఖ ప్రకటించిన సేవా పతకాలు తెలంగాణకు చెందిన 27 మంది పోలీసు అధికారులకు దక్కాయి. మరో ముగ్గురు జైలు అధికారులకు కూడా పతకాలు లభించాయి. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 1,380 మంది పోలీసులకు కేంద్ర ప్రభుత్వం ఈ పతకాలను అందించనుంది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర హోం శాఖ దేశవ్యాప్తంగా ఇద్దరికి రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకాలు (పీపీఎంజీ), 628 మందికి పోలీస్ శౌర్య పతకాలు (పీఎంజీ), 88 మందికి రాష్ట్రపతి విశిష్ట సేవా పోలీస్ పతకాలు, 662 మందికి ప్రతిభా పోలీస్ పతకాలు ప్రకటించింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆదివారం ఈ పతకాలు అందుకోనున్నారు. కాగా, పతకాలను అందుకోనున్న పోలీసులకు డీజీపీ మహేందర్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

పోలీస్ సేవా పతకాలు...

ఇంటెలిజెన్స్ డీఐజీ శివకుమార్, మాదాపూర్ డీసీపీ ఎం.వెంకటేశ్వర్లు, ఎస్ఐబీ అదనపు ఎస్పీ డి.రమేష్, వరంగల్ ఏసీపీ ఎం.జితేందర్‌రెడ్డి, మాదాపూర్ ఏసీపీ ఎ.చంద్రశేఖర్, పీటీసీ డీఎస్పీ ఎం.పిచ్చయ్య, టీఎస్ఎస్పీ అసిస్టెంట్ కమాండెంట్ కె. సంపత్‌కుమార్ రెడ్డి, ఎస్ఐబీ ఏఎస్ఐలు ఆనంద్‌కుమార్, డి. చంద్రశేఖర్ రావు, గ్రేహౌండ్స్ సీనియర్ కమాండో మహ్మద్ ఆరిఫ్ అలీ, కాచిగూడ హెడ్ కానిస్టేబుల్ ఎం. అనిల్‌గౌడ్‌కు సేవా పతకాలకు ఎంపికయ్యారు.



పీఎంజీ విభాగంలో...


గ్రేహౌండ్స్ విభాగంలో పనిచేస్తూ ఛత్తీస్‌గఢ్, గడ్చిరోలి జిల్లాల్లో 2016, 2017, 2018లలో జరిగిన ఎన్‌కౌంటర్లలో పాల్గొని ధైర్యసాహసాలు ప్రదర్శించిన 14 మందికి పోలీస్ శౌర్య పతకాలను ప్రకటించారు. వీరిలో ఆర్ఎస్ఐ, కానిస్టేబుళ్లతో పాటు ఓ ఎస్ఐ కూడా ఉన్నారు. శౌర్యపతకాలు పొందిన వారిలో ఆర్ఎస్ఐ పి.కె.ఎస్. రమేష్, కానిస్టేబుళ్లు ఎన్.లయు, ఎం.పాపారావు, ఎం. భాస్కర్‌రావు, జి. ప్రతాప్‌సింగ్, కె. వెంకన్న, మాలోత్ రాములు, బి. మరియాదాస్, కె. పరుశురాం, అబ్దుల్ అజీమ్, కె.తిరుపతయ్య, పి.సత్యనారాయణ, వి.రమేష్‌తో పాటు జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన ఎస్ఐ గుర్రం కృష్ణప్రసాద్ ఉన్నారు.

జైళ్ల విభాగంలో ముగ్గురికి...

జైళ్ల విభాగంలో దేశ వ్యాప్తంగా 41 మందికి విశిష్ట సేవా పతకాలను ప్రకటించారు. వీరిలో తెలంగాణకు చెందిన ముగ్గురికి పతకాలు దక్కాయి. డిప్యూటీ సూపరింటెండెంట్ మహేంద్ర కృష్ణమూర్తి, చీఫ్ హెడ్‌వార్డర్ బి.నారాయణ, హెడ్ వార్డర్ వేముల జంగయ్య పతకాలను అందుకోనున్నారు.

## దేశ ప్రజలకు రాష్ట్రపతి కోవింద్ స్వాతంత్ర్య దినోత్సవ సందేశం

న్యూఢిల్లీ: దేశ ప్రజలకు రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఆయన దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. "దేశంలో నివసించే వారికే కాకుండా విదేశాల్లో ఉన్న భారతీయులందరికీ స్వాంతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. ఈరోజు మీకు గొప్పగా, సంతోషంగా ఉండాలని నేను కోరుకుంటున్నాను. ఈ యేడాది స్వాతంత్ర్య దినోత్సవం చాలా ప్రత్యేకమైంది. ఈ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్లు పూర్తవబోతున్నాయి. అమృత మహోత్సవంగా ఈసారి వేడుకల్ని నిర్వహించుకోబోతున్నాం" అని రాష్ట్రపతి కోవింద్ అన్నారు.



ఇంకా ఆయన మాట్లాడుతూ ''స్వాతంత్ర్య దినోత్సవం మనకు పండగ దినం. మన స్వాతంత్ర్య కాంక్ష ఎంతో మంది త్యాగధనుల ఫలితం. అందులో మనకు తెలిసినవాళ్లు ఉన్నారు, తెలియని వాళ్లు కూడా ఉన్నారు. వాళ్లు ఈ దేశం కోసం చాలా గొప్ప త్యాగం చేశారు. అలాంటి గొప్ప వీరులకు నా తల వంచి నమస్కరిస్తున్నాను. గత 75 ఏళ్లలో పలు రంగాల్లో అందనంత ఎత్తుకు ఎదిగాం. భారత భవిష్యత్‌లో బాలికలు, మహిళలకు ప్రాధాన్యత మరింత పెరుగుతుంది" అని రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ అన్నారు.

కరోనా గురించి మాట్లాడుతూ "కరోనాను ఎదుర్కోవడంలో భారత్ తనవంతు పాత్ర పోషించింది. కరోనా టీకాలు మహమ్మారిని నియంత్రించాయి. కరోనాపై పోరు ఇంకా ముగియలేదు. కరోనా కట్టడికి వ్యూహాత్మకంగా వ్యవహరించాం. కరోనాపై పోరులో భారత్ తనవంతు పాత్ర పోషించింది. కరోనా కారణంగా వ్యాపారులు, వలసదారులు ఇబ్బంది పడ్డారు. కష్టకాలంలోనూ వ్యవసాయ రంగంలో పురోగతి సాధించాం. కరోనా వేళ యుద్ధప్రాతిపదికన వైద్య వసతులు కల్పించాం" అని రాష్ట్రపతి అన్నారు.


## గెలుపు ఖాయం.. గెల్లు శ్రీనివాస్‌తో సీఎం కేసీఆర్

హైదరాబాద్: హుజూరాబాద్ టీఆర్ఎస్ అభ్యర్థి గెల్లు శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం పార్టీ అధినేత, సీఎం కె.చంద్రశేఖర్‌రావును ప్రగతిభవన్‌లో కలిశారు. తనను హుజూరాబాద్ అభ్యర్థిగా ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌ను అభినందించిన కేసీఆర్.. హుజూరాబాద్‌లో పార్టీ గెలుపు ఖాయమన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల్లో మంచి ఆదరణ ఉందని చెప్పారు. పార్టీ ఇన్‌చార్జీల సూచనలకు అనుగుణంగా ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ఓటర్ల మద్దతు కోరాల్సిందిగా సూచించారు. ఈ నెల 16న హుజూరాబాద్‌లో నిర్వహించే బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లపైనా సీఎం పలు సూచనలు చేసినట్లు తెలిసింది.

## స్టాలిన్ ప్రభుత్వం కీలక నిర్ణయం

చెన్నై: తమిళనాడు ప్రభుత్వం తమ రాష్ట్రంలోని పలు దేవాలయాల్లో అన్ని కులాలకు చెందిన వ్యక్తులను అర్చకులుగా నియమించింది. మొత్తం 24 మందికి సీఎం స్టాలిన్ శనివారం నియామక ఉత్తర్వులు ఇచ్చారు. అర్చకులుగా నియమితులైన వారు పూర్తి స్థాయి శిక్షణ పొందిన తర్వాతే విధుల్లో చేరారని ప్రభుత్వం వెల్లడించింది. అన్ని కులాల వారికి దేవాలయ అర్చకుల విధుల్లో భాగం కల్పిస్తామని సీఎం స్టాలిన్ ఇచ్చిన ఎన్నిక హామీ దీంతో నెరవేరినట్లయింది.

ఆగస్టు 14కు స్టాలిన్ సీఎంగా బాధ్యతలు చేపట్టి 100 రోజులు అయిన నేపథ్యంలో ఈ నియామకాలు జరగడం గమనార్హం. 24 మంది అర్చకులతో పాటు పలు విభాగాలకు సంబంధించి మొత్తం 208 మంది నియామకం జరిగింది. వీరిలో భట్టాచార్యులు (వైష్ణవ పూజారులు), ఒధువార్లు (శైవ సంప్రదాయ నిపుణులు) ఇద్దరూ ఉన్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ చర్యతో మాజీ సీఎం కరుణానిధి కల నెరవేరిందని స్టాలిన్ ట్విట్టర్‌లో పేర్కొన్నారు. ఈ నిర్ణయాన్ని బీజేపీ సహా పలువురు స్వామీజీలు, మఠాధిపతులు స్వాగతించారు.



సంపాదకీయం
మెగాజ్యోతి
ఆదివారం, ఆగస్టు 15, 2021

# రక్షణలో... వంద మెట్లు పైకెదిగాం!

మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 ఏళ్లు పూర్తయింది. 75వ ఏడాదిలోకి అడుగు పెట్టాం. ఇన్నేళ్లలో భారత్ అన్ని రంగాల్లోనూ పురోగతి సాధించింది. అలాగే రక్షణ రంగంలో కూడా గొప్ప పురోగతిని సాధించింది. పాకిస్తాన్, చైనాలతో తొలినాళ్లలో జరిగిన యుద్ధాలతో పోలిస్తే ఇప్పుడు మనదేశ రక్షణ రంగం పూర్తి స్థాయిలో బలోపేతం అయింది. మనం శత్రువును దీటుగా ఎదుర్కోగలిగిన సామర్థ్యాన్ని పెంచుకున్నాం.మన రక్షణరంగం ఇప్పుడు ప్రపంచ స్థాయి నైపుణ్యాలను సంతరించుకుంది. సైనికుల దుస్తుల దగ్గర నుంచి ఆయుధాల వరకు ప్రతిదీ అధునాతనమైంది. బరువైన హెల్మెట్‌ల స్థానంలో బుల్లెట్ ప్రూఫ్ ఫైబర్ హెల్మెట్‌లు వచ్చాయి. తేలికపాటి బుల్లెట్ ప్రూఫ్ జాకెట్‌లున్నాయి. మైనస్ నలభై డిగ్రీల ఉష్ణోగ్రతలో డ్యూటీ చేయడానికి వీలుగా షూస్, కళ్లద్దాల వంటివి గతంలో ఉండేవి కాదు. ఇప్పుడవన్నీ ఉన్నాయి. నైట్ విజన్ గాగుల్స్, బైనాక్యులర్స్, గుడారాల మెటీరియల్ నుంచి పారాషూట్‌ల వరకు ప్రతిదీ అధునాతనమైనదే. ఒక్కమాటలో చెప్పాలంటే టెక్నాలజీ అభివృద్ధి చెందినంత వేగంగా రక్షణ రంగం కూడా మెరుగవుతూ వచ్చింది. ఎంత కఠినమైన ప్రదేశాల్లో అయినా ప్రయాణించగలిగిన వాహనాలను, అదికూడా తక్కువ బరువు కలిగి, ఎక్కువ మైలేజీనిచ్చే ప్రత్యేక లక్షణాలతో వాహనాలను దేశీయంగా తయారు చేసు కున్నాం. పాకిస్తాన్, చైనా సరిహద్దుల్లో కొండల మధ్య ఇరుకుదారులను రహదారులుగా మార్చుకున్నాం. ఒకప్పుడు... ప్రత్యర్థి మన భూభాగంలోకి వచ్చినట్లు తెలిసిన తర్వాత మన సైన్యం ఆ ప్రదేశానికి చేరడానికి రోజులు పట్టేది. ఇప్పుడు గంటలో చేరి పోగలుగుతున్నాం. ఆయుధ సంపత్తి విషయానికి వస్తే... రైఫిల్స్ నుంచి యుద్ధట్యాంకుల వరకు ప్రతిదీ ఒక మెట్టు... రెండు మెట్లు కాదు... వందమెట్లు పై స్థాయికి చేరినట్లు చెప్పుకోవాలి. మొదట్లో మనం బోల్ట్ యాక్షన్ రైఫిల్స్ వాడే వాళ్లం. తర్వాత వచ్చిన 7.62 ఎంఎం రైఫిల్స్ కూడా బరువుగానే ఉండేవి. ఇప్పుడున్న 5.56 ఎంఎం రైఫిళ్లు తేలికగా ఉండడంతోపాటు సమర్థవంతమైనవి. టూ ఇంచ్ మోటార్‌లు, రాకెట్ లాంచర్లు, మెషీన్‌గన్, మిస్సైల్స్... అన్నీ అప్‌గ్రేడ్ అయ్యాయి. ట్యాంకులయితే టీ 55, టీ 72 నుంచి అత్యుత్తమ శ్రేణి అర్జున్ ట్యాంకులున్నాయి. మనం రాడార్ వ్యవస్థ మీద ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించడంతో... మన సరిహద్దుకు ఇవతల ఎంతో లోపల ఉండి కూడా సరిహద్దు అవతల ప్రత్యర్థి కదలికలను అంచనా వేయగలుగుతున్నాం. బ్యాటిల్ ఫీల్డ్‌లో ఉన్న సైనికులకు కచ్చితమైన సమాచారాన్ని ఇవ్వగలుగుతున్నాం. మన సైనికులు సురక్షితమైన రహస్య ప్రదేశం నుంచి దూరాన ఉన్న లక్ష్యాన్ని ఛేదించగలిగిన ఆయు ధాలున్నాయి. నేవీ రంగం... మిస్సైల్ షిప్‌లు, సబ్‌మెరైన్‌లు, న్యూక్లియర్ సబ్‌మెరైన్‌ల సంఖ్యను బాగా పెంచుకుంది. ఎక్కడ అవసరం వస్తే తక్షణం అక్కడ మోహరించగలిగినంత శక్తిమంతంగా ఉంది. ఎయిర్‌ఫోర్స్‌లో విక్రాంత్, విరాట్ ఉండేవి. ఇప్పుడు ఐఎన్ఎస్ విక్రమాదిత్య వంటి ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్‌లు మన యుద్ధ సామర్థ్యాన్ని పెంచుతున్నాయి. మిగ్ 21, 23, 27, జాగ్వార్‌తోపాటు రఫెల్ ఎయిర్‌క్రాఫ్ట్ వంటి ఫిఫ్త్ జనరేషన్ సిస్టమ్ యుద్ధ సామగ్రిని సమకూర్చుకున్నాం. పైగా ప్రస్తుతం మన సైనికులకు ప్రపంచ స్థాయి నాణ్యతతో శిక్షణ నిస్తున్నాం. ఇన్ని ప్రత్యేక చర్యల ద్వారా మన సైనికుల్లో గెలిచి తీరుతామనే ధైర్యం పెరిగింది. ఒక తరం కనీస సదుపాయాలు కూడా లేని పరిస్థితుల్లో యుద్ధం చేస్తూ... 'ఎలాగైనా సరే మనం గెలిచి తీరాలి' అనే పట్టుదలతో పోరాడింది. ఇప్పుడు మనదేశం సాధించిన యుద్ధనైపుణ్యం సైనికులకు భరోసానిస్తోంది. సైనికుల్లో 'ఎంతటి ప్రత్యర్థి మీద అయినా సరే ఒక మెట్టు మెరుగ్గా పోరాడి విజయం సాధించగలం. భారత్‌ను గెలుపు పీఠం మీద నిలబెట్టగలం' అనే ఆత్మవిశ్వాసాన్ని పెంచుతోంది.

# ఇండిపెండెన్స్ టూర్.. ఎందరో మహానుభావులు



ఒక అల్లూరి... ఒక ఆజాద్. ఓ మహాత్ముడు... ఓ ఉక్కు మనిషి. అందరిదీ ఒకటే నినాదం... జైహింద్. మంగళ్‌పాండే పేల్చిన తుపాకీ... లక్ష్మీబాయి ఎత్తిన కత్తి... భగత్‌సింగ్ ముద్దాడిన ఉరితాడు... అందరిదీ ఒకటే సమరశంఖం. అదే... భారతదేశ విముక్తపోరాటం. డయ్యర్ దురాగతానికి సాక్షి జలియన్ వాలాబాగ్. దేశభక్తిని ఆపలేని ఇనుపఊచల అండమాన్ జైలు.సంకల్ప శుద్ధితో బిగించిన ఉప్పు పిడికిలి దండు. వీటన్నింటినీ ప్రకాశవంతం చేసిన దేవరంపాడు. స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా... దేశమాతకు సెల్యూట్ చేస్తూ చూడాల్సిన కొన్ని ప్రదేశాలు.

## దేవరంపాడు: ప్రకాశ వీచిక

ఆ రోజు 1928, అక్టోబరు నెల. స్వాతంత్ర్య సమరయోధులు మద్రాసు (చెన్నై) పారిస్ కార్నర్‌లో గుమిగూడారు. సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా 'సైమన్ గో బ్యాక్' అంటూ ఏకకంఠంతో నినదించారు. బ్రిటిష్ అధికారుల ఆదేశాలతో పోలీసులు ఉద్యమకారుల మీద కాల్పులు జరిపారు. పార్థసారథి అనే దేశభక్తుడు అక్కడికక్కడే నేలకొరిగాడు. ఆ క్షణంలో టంగుటూరి ప్రకాశం పంతులు ఆవేశంగా ముందుకు వచ్చి 'కాల్చండిరా కాల్చండి' అంటూ శాలువా తీసి ఛాతీ విరుచుకుని ముందుకొచ్చారు. ఆ గొంతులో పలికిన తీక్షణతకు పోలీసులు చేష్టలుడిగిపోయారు. ఆ చోటులోనే ప్రకాశం పంతులు విగ్రహం ఉంది. చెన్నై వెళ్లిన ప్రతి తెలుగు వారూ తప్పక చూడాల్సిన ప్రదేశం. ప్రకాశం పంతులు చివరిక్షణాల్లో జీవించిన దేవరంపాడు కూడా అంతే ప్రాముఖ్యత సంతరించుకుంది.

దేవరంపాడు గ్రామం ప్రకాశం జిల్లా కేంద్రం ఒంగోలు పట్టణానికి పాతిక కిలోమీటర్ల దూరాన ఉంది. ఇక్కడి స్థానిక రాజకుటుంబీకులు విరాళంగా ఇచ్చిన పన్నెండు ఎకరాల మామిడితోట ప్రస్తుతం జాతీయ స్మారక చిహ్నాల సమహారం. ఇందులో వందేమాతర విజయధ్వజం, గాంధీ%--% ఇర్విన్ ఒడంబడిక సందర్భంగా త్రివర్ణ స్థూపం ఉన్నాయి. ప్రకాశం పంతులు చివరి రోజుల్లో ఇక్కడే జీవించారు. ఏటా ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్, మంత్రులు ఇక్కడ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పర్యాటకులు ఒంగోలులో బస చేసి దేవరంపాడుకి వెళ్లి రావచ్చు.

## హుస్సేనీవాలా: విప్లవ జ్ఞాపకం

పంజాబ్ రాష్ట్రం, ఫిరోజ్‌పూర్ జిల్లాలో ఉంది హుస్సేనీవాలా గ్రామం. ఇది అమర వీరుల స్మారక చిహ్నాల నేల. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల గౌరవార్థం రోజూ సాయంత్రం జాతీయ పతాకాన్ని అవనతం చేస్తారు. ఈ కార్యక్రమాన్ని భారత్%--% పాకిస్థాన్ సైనికులు సంయుక్తంగా నిర్వహిస్తారు. ఈ అమరవీరుల జ్ఞాపకార్థం వీరు ముగ్గురూ ప్రాణాలు వదిలిన రోజును గుర్తు చేసుకుంటూ ఏటా మార్చి 23వ తేదీన ప్రభుత్వం షాహీద్ మేళా నిర్వహిస్తారు.

## అహ్మదాబాద్: ఐక్యత వేదిక

అహ్మదాబాద్ వెళ్లగానే మొదట సబర్మతి నది తీరాన ఉన్న గాంధీ మహాత్ముని ఆశ్రమం వైపు అడుగులు పడతాయి. మన జాతీయోద్యమంలో అనేక ముఖ్యమైన ఉద్యమాలకు ఇక్కడే నిర్ణయం జరిగింది. అందుకే దీనిని సత్యాగ్రహ ఆశ్రమం అంటారు. ఈ ఆశ్రమంలో అణువణువూ గాంధీజీ నిరాడంబరమైన జీవితాన్ని, జాతీయోద్యమం పట్ల ఆయన అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ నగరంలో చూసి తీరాల్సిన మరో ముఖ్యమైన ప్రదేశం ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ స్మారక భవనం. అహ్మదాబాద్ నగరం షాహీబాగ్‌లో ఉన్న మోతీ షాహీ మహల్‌ను పటేల్ మెమోరియల్‌గా మార్చారు. సర్దార్ పటేల్ నేషనల్ మెమోరియల్‌లో పటేల్ జీవితంతోపాటు జాతీయోద్యమం మొత్తం కళ్లకు కడుతుంది. ఒక్కో గది ఒక్కో రకమైన విశేషాలమయం. పటేల్ జీవితంలో జైలు ఘట్టాలతోపాటు, బాల్యం, స్వాతంత్ర్య పోరాటం, జాతీయనాయకులతో చర్చల చిత్రాలు, ఆయన ఉపయోగించిన వస్తువులు కూడా ఉంటాయి.

## కృష్ణదేవి పేట: అల్లూరికి వందనం

తెలుగు జాతి గర్వపడే వీరుడు, భారత స్వాతంత్ర్య సమరయోధుడు... అల్లూరి సీతారామ రాజు సమాధి విశాఖపట్నం జిల్లా, గోలుగొండ మండలం, కృష్ణదేవి పేట (కె.డి. పేట)లో ఉంది. ప్రభుత్వం దీనిని ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తోంది. ఇక్కడి ప్రజలు కూడా అల్లూరి సమాధి అని మన మాట పూర్తయ్యేలోపు ఎలా వెళ్లాలో దారి చూపిస్తారు. ఈ ప్రదేశంలో సీతారామరాజు పేరుతో పార్కును అభివృద్ధి చేశారు. అల్లూరి సీతారామరాజు సమాధికి సమీపంలోనే సీతారామరాజు అనుచరులు మల్లుదొర, ఘంటం దొర సమాధులు కూడా ఉన్నాయి. ఒక భవనంలోని ఫొటో గ్యాలరీలో సీతారామరాజు జీవిత విశేషాలను, బ్రిటిష్ వారి మీద పోరాడిన ఘట్టాలను చూడవచ్చు. కృష్ణదేవి పేట గ్రామం విశాఖపట్నానికి పశ్చిమంగా నూటపది కిలోమీటర్ల దూరాన ఉంది.

## ప్రయాగ్‌రాజ్: ఆజాద్ ఆఖరి ఊపిరి

అలహాబాద్ నగరంలో 133 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ పార్కు ఆజాద్ స్మారకం. చంద్రశేఖర్ ఆజాద్ తుది శ్వాస వదిలిన చోట ఆయన స్మారక విగ్రహాన్ని స్థాపించారు. ఇది ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, ప్రయాగ్‌రాజ్ (అలహాబాద్) నగరంలో ఉంది. జాతీయోద్యమంలో భాగంగా ఆజాద్ 1931 ఫిబ్రవరి 27వ తేదీన పోలీసు అధికారుల మీద తుపాకీతో కాల్పులు జరిపాడు. తాను పట్టుబడుతున్న క్షణంలో ఆజాద్ తన తుపాకీలోని చివరి బుల్లెట్‌తో తనను తాను కాల్చుకుని ప్రాణాలు వదిలాడు. అప్పటి వరకు ఆల్‌ఫ్రెడ్ పార్కుగా ఉన్న పేరును ఆజాద్ పార్కుగా మార్పు చేశారు.

## దండి: ఉవ్వెత్తిన ఉప్పు దండు

గుజరాత్ రాష్ట్రం, దండి తీరాన గాంధీజీ నిర్వహించిన ఉప్పు సత్యాగ్రహం గురించి తెలియని భారతీయులు ఉండరు. అహ్మదాబాద్‌లోని సబర్మతి ఆశ్రమం నుంచి ఎనభై మంది సత్యాగ్రహులు 1930, మార్చి నెలలో దండి గ్రామం వరకు 241 కి.మీల దూరం ఈ మార్చ్ నిర్వహించారు. అహింసాయుతంగా శాసనోల్లంఘనం చేసిన ఉద్యమంగా ప్రపంచం దృష్టిని ఆకర్షించిన ఉద్యమం ఇది. ఇక్కడ ఉన్న 'నేషనల్ సాల్ట్ సత్యాగ్రహ మెమోరియల్'ను ప్రతి భారతీయుడు ఒక్కసారైనా సందర్శించి తీరాలి.

## పోర్టు బ్లెయిర్: బిగించిన ఉక్కు పిడికిలి

భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ నాయకుల త్యాగాలను తలుచుకుంటాం. వారితోపాటు లక్షలాది మంది సామాన్యులు కనీస గుర్తింపుకు కూడా నోచుకోకుండా జీవితకాలం పాటు జైల్లో మగ్గి దేశం కోసం ప్రాణాలు వదిలారు. వారికి నివాళి అర్పించాలంటే అండమాన్ దీవుల రాజధాని నగరం పోర్టు బ్లెయిర్‌లోని సెల్యూలార్ జైలును సందర్శించాలి. ఇది నేషనల్ మెమోరియల్ మాన్యుమెంట్. వీర సావర్కర్ వంటి ఎందరో త్యాగధనులు జైల్లో ఎంతటి దుర్భరమైన జీవితాన్ని గడిపారో కళ్ల ముందు మెదిలి గుండె బరువెక్కుతుంది. వాళ్లు ధరించిన గోనె సంచుల దుస్తులు, ఇనుప సంకెళు,, నూనె తీసిన గానుగలు వారిలోని జాతీయత భావానికి, కఠోరదీక్షకు నిదర్శనలు.

## జలియన్ వాలాబాగ్: డయ్యర్ మిగిల్చిన చేదు జ్ఞాపకం

బ్రిటిష్ పాలకుల చట్టాలను వ్యతిరేకిస్తూ సమావేశమైన ప్రజల మీద జనరల్ డయ్యర్ ముందస్తు ప్రకటన లేకుండా విచక్షణరహితంగా కాల్పులు జరిపిన ప్రదేశం పేరు జలియన్ వాలాబాగ్. ఇది పంజాబ్, అమృత్‌సర్‌లో ఉంది. వేలాది మంది ప్రాణాలను హరించిన దుర్ఘటన 1919, ఏప్రిల్ 13వ తేదీన జరిగింది. దేశం కోసం నిస్సహాయంగా ప్రాణాలు వదిలిన వారి జ్ఞాపకార్థం స్మారకం, అమరజ్యోతి, ప్రతీకాత్మక శిల్పాలు ఉన్నాయి. మౌనంగా నివాళులు అర్పించే లోపే మనోఫలకం మీద ఆనాటి బాధాకరమైన దృశ్యం కళ్ల ముందు నిలిచి, హృదయం ద్రవించిపోతుంది. మనదేశ చరిత్రలో అత్యంత కిరాతకుడిగా ముద్ర వేసుకున్న జనరల్ డయ్యర్ మీద బ్రిటిష్ ప్రభుత్వం... జలియన్ వాలా బాగ్ సంఘటన ఆధారంగా ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించింది.

## ఝాన్సీ: వీర తిలకం

మనకు ఝాన్సీ పేరుతోపాటు రాణి లక్ష్మీబాయ్ పేరు పలకనిదే సంపూర్ణంగా అనిపించదు. బ్రిటిష్ పాలకుల మీద తొలినాళ్లలో కత్తి ఎత్తిన వీరనారి లక్ష్మీబాయ్. తొలి స్వాతంత్ర్య సమరంలో లక్ష్మీబాయ్ బ్రిటిష్ సేనలతో వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించింది. ఆమె స్మారకాలు మూడు చోట్ల ఉన్నాయి. ఉత్తర ప్రదేశ్‌లోని ఝాన్సీ కోట, నాటి ఝాన్సీ రాజ్యంలోని (మధ్యప్రదేశ్) పూల్‌బాగ్‌లో ఆమె సమాధి, స్మారక చిహ్నాలున్నాయి. వారణాసిలో ఆమె పుట్టిన చోట కొత్తగా మరో స్మారకనిర్మాణం జరిగింది. ఇందులో మణికర్ణిక పుట్టుక, బాల్యం, విద్యాభ్యాసం, వివాహం, రాణిగా బాధ్యతల స్వీకరణకు సంబంధించిన ఘట్టాలన్నీ కనిపిస్తాయి. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పర్యటించి తీరాల్సిన ముఖ్యమైన ప్రదేశాల్లో ఇది ఒకటి.

## బారక్‌పోర్: మంగళ్‌పాండే పేల్చిన తుపాకీ

కోల్‌కతాలోని బారక్‌పోర్ కంటోన్మెంట్ ఏరియాలో మంగళ్‌పాండే జ్ఞాపకార్థం 'షాహీద్ మంగళ్ పాండే మహా ఉద్యాన్' పేరుతో విశాలమైన పార్కును నిర్మించారు. మంగళ్‌పాండే బ్రిటిష్ అధికారుల మీద దాడి చేసిన తర్వాత అతడిని ఉరితీసిన ప్రదేశం ఇది. ఈస్టిండియా కంపెనీలో సిపాయిగా చేరిన పాండే సిపాయిల తిరుగుబాటులో కీలకపాత్ర వహించాడు. పాండేని బ్రిటిష్ పాలకులు 1857, ఏప్రిల్ ఎనిమిదవ తేదీన ఉరితీశారు. ఆ ప్రదేశంలో ఆయన స్మారక చిహ్నం ఉంది.

# 75వ స్వాతంత్ర్య దినోత్సవం.. పాడవోయి భారతీయుడా

పాటకు పదిమందిని కూడగట్టే శక్తి ఉంది. 'రఘుపతి రాఘవ రాజారామ్'... పాటతోనే గాంధీజీ ప్రజలను ఒక చోటకు చేర్చారు. 'సుజలాం సుఫలాం మలయజ శీతలాం'... వందేమాతర గేయం రేపిన స్వేచ్ఛాకాంక్ష సామాన్యం కాదు. 'సారే జహాసే అచ్ఛా హిందూ సితా హమారా' లక్షలాది మంది ముక్తకంఠంతో గానం చేశారు. స్వాతంత్రోద్యమంలో పాట యుద్ధభేరి. స్వాతంత్ర్యం సిద్ధించాక అదే విజయనాదం. ఆ పాట కొనసాగింది. సినిమా ఆ స్ఫూర్తిని కొనసాగించింది. సినీ దేశభక్తి గేయం జాతిని ఉత్సాహపరుస్తూనే ఉంది.

స్వాతంత్ర్యం వచ్చింది. ఆసేతు హిమాచలం పులకరించింది. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు లక్షలాది మంది యువకులు, మహిళలు, పిల్లలు, వృద్ధులు... వీరందరినీ సమాయత్తపరిచిన నాయకులు... త్యాగాలు, బలిదానాలు, లాఠీదెబ్బలు, చెరసాలలు, ఉరికొయ్యలు... ఓహ్... ఒక గొప్ప పోరాటంతో భరతజాతి తనకు కావలసింది పొందింది. తెల్లవాళ్లు నిష్క్రమించారు. జనులెల్ల కొలుచువారు పాలనను అందుకున్నారు. ఇప్పుడు మన దేశాన్ని మనం కీర్తించుకోవాల్సిన సమయం. మన దేశాన్ని మనం స్తుతించుకోవాల్సిన సమయం.

## నేడే స్వాతంత్ర్య దినం వీరుల త్యాగఫలం నేడే నవోదయం నేడే ఆనందం...

'పాడవోయి భారతీయుడా... ఆడిపాడవోయి విజయగీతిక' అని శ్రీశ్రీ 'వెలుగు నీడలు'లో రాసి తెలుగువారిని ఉత్తేజపరిచారు. ఇప్పుడు మన పాలన మనం చేసుకుంటున్నాం కనుక శ్రీశ్రీయే 'ఉందిలే మంచి కాలం ముందు ముందునా అందరూ సుఖపడాలి నందనందనా' అని 'రాముడు భీముడు'లో సామాన్యుణ్ణి రాజును చేసే భవిష్యత్తును కాంక్షించారు. ఆ సమయంలో సినిమావారికి బాధ్యత ఎలా ఉండేదంటే కథకు సంబంధం లేకపోయినా ఒక నృత్యప్రదర్శన పెట్టి స్టేజ్ మీద దేశభక్తి గీతాన్ని చిత్రించేవారు. 'అందరి కోసం ఒక్కరు నిలిచి ఒక్కరి కోసం అందరూ నిలిచే' విధంగా ఈ దేశం ఉండాలని హితబోధ చేసేవారు. హీరోలూ దేశం గొప్పతనాన్ని పాడుకోవడాన్ని ఒక ఆదర్శంగా భావించేవారు. 'నా జన్మభూమి ఎంత అందమైన దేశము' అని 'సిపాయి చిన్నయ్య'లో అక్కినేని, 'నేను నా



దేశం పవిత్ర భారతదేశం' అంటూ 'నేను నా దేశం'లో రామకృష్ణ, 'మన జన్మభూమి బంగారు భూమి' అని 'పాడిపంటలు'లో కృష్ణ, 'జననీ జన్మభూమిశ్చ' అంటూ 'బొబ్బిలిపులి'లో ఎన్.టి.ఆర్... పాడుతూ దేశభక్తిని కలిగి ఉండటం ఒక ధీరోదాత్త లక్షణంగా చూపించారు. ఎన్.టి.ఆర్ తన చివరి సినిమా 'మేజర్ చంద్రకాంత్'లో కూడా 'పుణ్యభూమి నా దేశం నమోనమామి' అంటూ ఉద్రూతలూగించారు.

## భారతమాతకు జేజేలు

అయితే పిల్లలే కదా భవిష్యత్ నిర్మాతలు. దేశభక్తి పాదుకొనాల్సింది వారిలోనే. దేశం కోసం పని చేయాలనే లక్ష్యం ఏర్పడాల్సింది వారికే. అందుకే తెలుగు సినిమా పిల్లల కోసం ప్రత్యేకం పాటలు చేసింది. 'భారతమాతకు జేజేలు... బంగరు భూమికి జేజేలు' అని ఆత్రేయ 'బడిపంతులు' కోసం, 'భలే తాత మన బాపూజీ బాలల తాత బాపూజీ' అని సీనియర్ సముద్రాల 'దొంగరాముడు'లో 'చెడు అనవద్దు చెడు వినవద్దు చెడు కనవద్దు... ఇది బాపూజీ పిలుపు' అని 'మేలుకొలుపు'లో సి.నారాయణ రెడ్డి పిల్లలు పాడుకునే పాటలు రాశారు. 'గాంధీ పుట్టిన దేశం రఘురాముడు ఏలిన రాజ్యం' (గాంధీ పుట్టిన దేశం), 'నీ సంఘం నీ ధర్మం మరువద్దు' (కోడలు దిద్దిన కాపురం) పాటలు కూడా ఈ సందర్భంలో గుర్తు చేసుకోవాలి. ఇక ప్రయివేటు గేయాలుగా ఉన్న కృష్ణశాస్త్రి 'జయజయహే ప్రియభారత జనయిత్రి దివ్యధాత్రి' (రాక్షసుడు), శంకరంబాడి 'మా తెలుగుతల్లికి మల్లెపూదండ' (బుల్లెట్, లీడర్), రాయప్రోలు సుబ్బారావు 'శ్రీలు పొంగిన జీవగడ్డయి' (లీడర్)... సినిమాల్లో కూడా వినిపించాయి.

## తెలుగువీర లేవరా

దేశం అంటే మట్టి కాదు. మనుషులు. ఆ మనుషులు ప్రాదేశిక జాతులుగా కూడా తమను తాము కూడదీసుకోవాల్సిన సమయం అది. భరతజాతి, తెలుగుజాతి రెండూ వెలగాల్సిందే. 'తెలుగు జాతి మనది నిండుగ వెలుగుజాతి మనది' అని 'తల్లా పెళ్లామా'లో సినారె రాశారు. నేడు 'తెలుగుజాతి మనది రెండుగ వెలుగుజాతి మనది' అని రెండు రాష్ట్రాల ప్రగతిని ఆశించేలా ఆ పాట మారింది. శ్రీశ్రీ 'తెలుగు వీర లేవరా దీక్షబూని సాగరా' అని 'అల్లూరి సీతారామరాజు'లో ఉత్తేజం నింపుతారు. 'కలసి పాడుదాం తెలుగుపాట... కదలి సాగుదాం వెలుగుబాట' అదే శ్రీశ్రీ 'బలిపీఠం'లో వెలుగుబాటను చూపిస్తారు. 'ఏ దేశమేగినా ఎందు కాలిడినా' రాయప్రోలు గీతాన్ని పల్లవిగా తీసుకొని 'అమెరికా అబ్బాయి' లో సినారె తెలుగువారు నిలబెట్టుకోవాల్సిన నిండు గౌరవం గురించి మాట్లాడారు.

## తరం మారుతున్నది ఆ స్వరం మారుతున్నది

అయితే స్వాతంత్ర్యం వచ్చిన కొన్నాళ్లకే తెల్ల పాలకులకు తీసి పోని రీతిలో మన పాలకులు కూడా తయారయ్యారన్న ఆశాభంగం ప్రజలకు కలిగింది. సినిమా ఆ నిరసనను పట్టుకుంది. 'గాంధి పుట్టిన దేశమా ఇది నెహ్రు కోరిన సంఘమా ఇది' (పవిత్ర బంధం), 'భారతమాతను నేను బందీనై పడి ఉన్నాను' (నేటి భారతం), 'వందేమాతర గీతం వరస మారుతున్నది' (వందే మాతరం)..లాంటి పాటలు వచ్చాయి. కుర్రాళ్లు 'సాపాటు ఎటూ లేదు పాటైన పాడు బ్రదర్' అని నిరుద్యోగ దరిద్రాన్ని అనుభవిస్తున్న రోజులను చూపాయి. చివరకు 'మరో ప్రపంచం మరో ప్రపంచం మరో ప్రపంచం పిలిచింది' అని విప్లవ మార్గాన్ని ఎంచుకునే వరకూ తీసుకెళ్లాయి.

# ‘దళితబంధు’పై కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు



వరంగల్: టీఆర్ఎస్ మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి శనివారం సంచలన వ్యాఖ్యలు చేశారు. దళితబంధు పూర్తిస్థాయిలో అమలు చేయకపోతే టీఆర్ఎస్‌కే నష్టమని అన్నారు. ఒకే ఏడాదిలో 15 లక్షల కుటుంబాలకు ఆర్థికసాయం అందించలేకపోవచ్చని తెలిపారు.

దళితబంధు అమలు చేయకపోతే ఎన్నికల్లో ఓటమి తప్పదని కడియం శ్రీహరి పేర్కొన్నారు. ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక, హుజూరాబాద్‌లో ఉపఎన్నిక నేపథ్యంలో కడియం శ్రీహరి వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయం అంశంగా మారాయి.

# ర్యాంకు తెలియకున్నా.. సీటు కోసం పరుగులు



హైదరాబాద్: ఎంసెట్ ‘కీ’విడుదల కావడంతో ఇంజనీరింగ్ సీట్ల కోసం విద్యార్థుల హడావుడి మొదలైంది. టాప్‌టెన్ కాలేజీల్లో సీట్లు రిజర్వ్ చేసుకునేందుకు పరుగులు పెడుతున్నారు. ఇక మేనేజ్‌మెంట్ కోటా సీట్ల భర్తీపై ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు కూడా దృష్టి సారించాయి. ఆసక్తి చూపే విద్యార్థుల తల్లిదండ్రులతో బేరసారాలు చేస్తున్నాయి. మరోవైపు విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్లు, మెసేజ్‌లు చేస్తూ టాప్‌టెన్ కాలేజీలో సీట్లు ఇప్పిస్తామని దళారులు ఆకర్షిస్తున్నారు. ప్రముఖ కాలేజీల్లో సీటుకు డొనేషన్ల రూపంలో లక్షల్లో డిమాండ్ చేస్తున్నారు.

ఫలితాలకు ముందే సీటు రిజర్వ్ చేసుకోవాలంటూ ఒత్తిడి చేస్తున్నారు. వాస్తవానికి ఎంసెట్ ఫలితాలు ఈ నెల 25న విడుదల చేస్తామని ఎంసెట్ కౌన్సిల్ ప్రకటించింది. 30 నుంచి మొదటి దశ కౌన్సెలింగ్ ప్రక్రియ మొదలవుతుందని పేర్కొంది. కన్వీనర్ కోటా సీట్ల భర్తీ అయ్యాకే మేనేజ్‌మెంట్ సీట్ల భర్తీ ప్రక్రియ చేపట్టాలని, జేఈఈ ర్యాంకును కూడా పరిగణనలోకి తీసుకోవాలని కొన్ని ప్రధాన ప్రైవేటు కాలేజీలు కచ్చితమైన నిబంధనలు పెట్టుకున్నాయి.

ఈ నెల 12న ఎంసెట్ ‘కీ’విడుదల చేశారు. పరీక్ష రాసిన విద్యార్థులు ఇప్పటికే తమకు ఎన్ని మార్కులొస్తాయో అంచనా వేసుకున్నారు. అయితే ఇంటర్ మార్కుల ద్వారా వచ్చే 25 శాతం వెయిటేజ్ లేకపోవడంతో కచ్చితమైన ర్యాంకు అంచనా వేయలేకపోతున్నారు. ప్రభుత్వ, టాప్‌టెన్ కాలేజీల్లో సీటు సంపాదించే మార్కులు ఎంసెట్‌లో రాని వారు మాత్రం మేనేజ్‌మెంట్ కోటా కోసం యత్నిస్తున్నారు. వారి తల్లిదండ్రులు సీటు రిజర్వు చేసుకునే యోచనలో ఉన్నారని ఓ ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీ నిర్వాహకుడు తెలిపాడు.

వెయిటేజ్ అంచనా కష్టమే..:

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు 189 వరకు ఉన్నాయి. ఇందులో 175 వరకు ప్రైవేటు కాలేజీలే ఉన్నాయి. నిజానికి ఈ సంవత్సరం ఇంజనీరింగ్ సీట్లు తగ్గాయి. మరోవైపు ఎంసెట్‌కు హాజరైన అభ్యర్థుల సంఖ్య పెరిగింది. అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) ఈ ఏడాది 1,08,812 సీట్లకే అనుమతించింది. గతేడాది ఏఐసీటీఈ 1,11,143 సీట్లకు అనుమతించింది. కాలేజీల్లో మౌలిక సదుపాయాలను పరిగణనలోనికి తీసుకుని కొన్ని కాలేజీల సీట్లకు కోత పెట్టడం వల్ల 335 సీట్లు తగ్గాయి. ఈ ఏడాది 1,65,044 మంది ఎంసెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు.

ఇందులో 81 శాతం మంది పరీక్షకు హాజరయ్యారు. కోవిడ్ కారణంగా ఇతర రాష్ట్రాలకు వెళ్లడం ఇష్టం లేని వారు రాష్ట్రంలోనే ఇంజనీరింగ్ చేయాలని భావిస్తున్నారు. పరీక్షలు లేకపోవడంతో ఇంటర్మీడియట్‌లో అందరూ ఉత్తీర్ణులయ్యారు. ఫలితంగా ఎంసెట్ అభ్యర్థుల సంఖ్య పెరిగింది. ఏటా 45 శాతం ఇచ్చే ఇంటర్ వెయిటేజ్ కూడా లేకపోవడంతో ఎంసెట్ కౌన్సిల్ ప్రకటించే వరకు ర్యాంకు తెలిసే అవకాశం లేదు.

సీఎస్ఈకి యమ డిమాండ్..

రాష్ట్రంలోని 175 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 1,05,419 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ప్రాథమిక అంచనాల ప్రకారం.. ఎంసెట్ రాసిన వారిలో 80 శాతంపైగా మార్కులొచ్చిన వారు 52 శాతం మంది ఉన్నట్లు అంచనా. టాప్ టెన్ కాలేజీల్లో సీటు రావాలంటే 7 వేల లోపు ర్యాంకు తప్పనిసరి. ఎంసెట్‌లో 100 మార్కులకు పైగా వస్తేనే ఈ ర్యాంకు సాధ్యం. దీంతో నచ్చిన గ్రూపు, పేరున్న కాలేజీలో సీటు పొందాలంటే మేనేజ్‌మెంట్ కోటాకు వెళ్లక తప్పట్లేదని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. వారిలో ఎక్కువ మంది కంప్యూటర్ సైన్స్ (సీఎస్ఈ)కే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు.

ఈ డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని కాలేజీలు రూ.లక్షల్లో డొనేషన్లు వసూలు చేసేందుకు యత్నిస్తున్నాయి. ఇటీవల మలక్‌పేటకు చెందిన వ్యక్తి తన కూతురుకు 65 మార్కులు రావడంతో టాప్‌టెన్‌లో ఉన్న మహిళా కాలేజీలో సీటు కోసం ప్రయత్నించాడు. సీఎస్ఈకి దళారీ రూ.12 లక్షలు డిమాండ్ చేశాడు. కాలేజీ యాజమాన్యంతో బేరమాడి రూ.10 లక్షలకు సీటు ఇప్పిస్తానని చెప్పినట్లు ఆ వ్యక్తి చెప్పాడు.

# ఎస్సీ, ఎస్టీలకు ఎలక్ట్రిక్ వాహనాలు




హైదరాబాద్: షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చెందిన యువతను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ‘టి ప్రైడ్’పథకం కింద ఎలక్ట్రిక్ కార్లను సబ్సిడీ ధరలపై ఇవ్వాలని నిర్ణయించింది. ఈ పథకం కింద తొలి దశలో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన 500 మంది ఎస్సీ, ఎస్టీ యువతకు ఈ వాహనాలను అందజేసి, ఆ తర్వాత విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఎస్సీ, ఎస్టీ యువతకు ఎలక్ట్రిక్ కార్లపై సబ్సిడీ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని ఇటీవల రాష్ట్ర పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (టీఎస్ రెడ్కో)ను ప్రభుత్వం ఆదేశించింది.

టీఎస్ ప్రైడ్ మార్గదర్శకాల ప్రకారం.. పరిశ్రమలు, వాణిజ్య కార్యకలాపాలు చేపట్టే ఎస్సీ, ఎస్టీ యువతకు 35 శాతం సబ్సిడీని అందజేస్తారు. అయితే కార్లపై 60 శాతం వరకు సబ్సిడీ ఇచ్చేలా టీఎస్ రెడ్కో మార్గదర్శకాలు సిద్ధం చేస్తోంది. ‘ఎలక్ట్రిక్ వాహన పాలసీ’లో భాగంగా రాష్ట్రంలో కొనుగోలు చేసే ఎలక్ట్రిక్ వాహనాలకు వంద శాతం రిజిస్ట్రేషన్ చార్జీలు, రోడ్డు టాక్సుల నుంచి ప్రభుత్వం మినహాయింపు ఇచ్చిన విషయం తెలిసిందే.

ప్రభుత్వ అవసరాలకు ఎలక్ట్రిక్ వాహనాలు..

ప్రస్తుతం సర్కార్ యంత్రాంగం వాడుతున్న పెట్రోలు, డీజిల్ వాహనాల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలను దశల వారీగా ప్రవేశ పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇంధన పొదుపు, పునరుద్ధరణీయ ఇంధన వనరుల ప్రాజెక్టులను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ బాధ్యతను టీఎస్ రెడ్కోకు అప్పగించింది. ఈ మేరకు ముంబైకి చెందిన మెజెంటా అనే ఈవీ సొల్యూషన్స్ సంస్థతో టీఎస్ రెడ్కో ఇటీవల ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశ పెట్టడంతో పాటు చార్జింగ్, ఇతర వసతులను కూడా మెజంటా కల్పించనుంది. తద్వారా రవాణాపై వెచ్చిస్తున్న మొత్తం గణనీయంగా తగ్గుతుందని ప్రభుత్వం లెక్కలు వేస్తోంది.

600 ఈవీ చార్జింగ్ స్టేషన్లు...

తెలంగాణ ఎలక్ట్రిక్ వాహన పాలసీలో భాగంగా పెరగనున్న వాహనాల సంఖ్యను దృష్టిలో పెట్టుకుని వచ్చే మూడేళ్లలో 600 చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో ఏటా 200 చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటుకు టీఎస్ రెడ్కోను నోడల్ ఏజెన్సీగా నియమించింది. చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు అనువైన స్థలాలు గుర్తించాల్సిందిగా మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు, విద్యుత్ పంపిణీ సంస్థలు, ఆర్టీసీ, రైల్వే, ఎయిర్‌పోర్టు అథారిటీకి టీఎస్ రెడ్కో గత నెలలో లేఖలు రాసింది.

ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలో 70 ఈవీ చార్జింగ్ స్టేషన్లు ఉన్నాయి. ఫాస్టర్ అడాప్షన్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఎలక్ట్రిక్ వెహికిల్స్ (ఫేమ్) పథకం రెండో దశ కింద కేంద్ర పరిశ్రమల శాఖ రాష్ట్రంలో మరో 138 ఈవీ పబ్లిక్ చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటును ప్రతిపాదించింది. వీటిలో 118 హైదరాబాద్‌లో, కరీంనగర్, వరంగల్ పట్టణాల్లో పదేసి చొప్పున ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కాగా, రాష్ట్రంలో 2016లో 25 ఎలక్ట్రిక్ వాహనాలు ఉండగా, ప్రస్తుతం 10 వేలకు చేరాయి.

# నడవలేని బాల్యం!



కామారెడ్డి: కామారెడ్డి జిల్లా గాంధారి మండలం సీతాయిపల్లికి చెందిన సింగసాని కాశీరాం, స్వప్న దంపతులకు ఇద్దరు కొడుకులు అభినవ్ సాయి, అభినందన్. పిల్లలను కామారెడ్డిలో చదివిస్తున్నారు. హఠాత్తుగా ఒకరోజు స్కూల్లో బెంచీ పైనుంచి అభినవ్ సాయి కిందపడిపోయాడని ఫోన్ వచ్చింది. అప్పటినుంచి పిల్లాడి కాళ్లు పనిచేయట్లేదు. ఆస్పత్రుల చుట్టూ తిరిగాడు. హైదరాబాద్‌లో బ్రెయిన్ ఎంఆర్ఐ చేశారు. సీరియస్ సమస్య ఉందని అనుమానించి వైద్యులు ముంబైలో పరీక్షలకు పంపారు. అక్కడి నుంచి బెంగళూరు ఎయిమ్స్‌కు రిఫర్ చేశారు. అక్కడి వైద్యులు తొడ మాంసాన్ని తీసి పరీక్షల కోసం అమెరికా పంపారు. కండరాల క్షీణత వ్యాధి అని నిర్ధారణ అయింది. చిన్న కుమారుడికి కూడా పరీక్షలు చేయగా, అతడికీ అదే సమస్య ఉందని తేల్చారు. 2015 నుంచి ఆస్పత్రుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ఇప్పటికే ఆస్తులన్నీ అమ్మి రూ.1.82 కోట్ల దాకా ఖర్చు చేశారు. ఉన్న ఆస్తులన్నీ కరిగిపోయాయి. చివరకు భార్యా పిల్లలతో కలసి చనిపోవాలని నిర్ణయించుకుని, చివరి నిమిషంలో విరమించుకున్నారు.

కళ్ల ముందే చనిపోతున్నా..

జన్యుసంబంధ సమస్యలు పిల్లల్లో కండరాల క్షీణతకు దారితీస్తున్నాయి. వేలల్లో ఒకరు ఈ వ్యాధి బారిన పడుతున్నారు. పిల్లల్ని బతికించుకునేందుకు తల్లిదండ్రులు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం దక్కట్లేదు. ఇటీవల కండరాల క్షీణత నుంచి కోలుకునే మెడిసిన్ అందుబాటులోకి వచ్చింది. కానీ అత్యంత ఖరీదైనది కావడంతో వైద్యం చేయించుకోవడం సాధ్యం కావట్లేదు. ఒక ఇంజెక్షన్ ఖరీదు రూ.4 కోట్లు ఉంటుందని, ఒక్కొక్కరికీ నాలుగు డోసులు ఇవ్వాలంటే రూ.16 కోట్లు ఖర్చు చేయాల్సిందే. అంత మొత్తం ఖర్చు చేసే స్థోమత ఏ ఒక్క కుటుంబానికీ లేదు. దీంతో చాలామంది పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారు. కరోనాకు ముందు రాష్ట్రంలో 3,250 మంది వరకు కండరాల క్షీణత బాధితులు ఉండగా, అందులో చాలామంది చనిపోయారు. ఇప్పుడు 923 మంది బాధితులు ఉన్నట్లు సమాచారం. కండరాల క్షీణత వ్యాధి బాధితులు వైద్యం కోసం ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్న సమయంలో ఫోన్ నంబర్లు షేర్ చేసుకుని, వాట్సాప్ గ్రూప్‌లు ఏర్పాటు చేసుకున్నారు. వైద్యం విషయంలో ఎవరికి తెలిసిన సమాచారం వారు షేర్ చేసుకుంటున్నారు.

మంచానికే పరిమితం..

జన్యువరమైన కండరాల క్షీణత వ్యాధితో లేవలేని, నడవలేని పరిస్థితుల్లో చాలామంది పిల్లలు మంచానికే పరిమితం అవుతున్నారు. కూర్చోబెడితే కొంతసేపు కూర్చుంటారు. తర్వాత ఎటో ఒకవైపు పడిపోతున్నారు. మూత్రానికి వెళ్లాలన్నా, స్నానం చేయాలన్నా తల్లిదండ్రులు మోసుకువెళ్లాల్సిందే. పిల్లల ఆలనాపాలనా చూసుకోవడానికి తల్లిదండ్రులు ఇంట్లోనే ఉండాల్సి వస్తోంది. దీంతో ఆ కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక కష్టాల్లో చిక్కుకుంటున్నారు. వైద్యం చేయించలేక పేద, మధ్య తరగతి వాళ్లు దేవుడిపైనే భారం మోపుతున్నారు.

సర్కారు కరుణ అవసరం..

కండరాల క్షీణతతో వందలాది మంది పిల్లలను కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలువురు తల్లిదండ్రులు కోరుతున్నారు. తమ కళ్ల ఎదుటే పిల్లలు మరణిస్తుంటే ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో వేదన అనుభవిస్తున్నారు. అందుబాటులోకి వచ్చిన మందులను ప్రభుత్వం కొనుగోలు చేసి వైద్యం అందిస్తే పిల్లలు జీవించే అవకాశాలు ఉన్నాయి. సర్కారు ఆదుకుంటేనే తమ పిల్లల ప్రాణాలు దక్కుతాయని, మానవతా దృక్పథంతో ప్రభుత్వం ముందుకు రావాలని వేడుకుంటున్నారు.

చేతిలో చిల్లిగవ్వ లేదు..

హైదరాబాద్ నగరంలోని హస్తినాపురం శ్రీరమణ కాలనీకి చెందిన తిరుపతిరెడ్డి, గీత దంపతుల కొడుకు సాయికుమార్‌రెడ్డి (17) కండరాల క్షీణత వ్యాధితో బాధపడుతున్నాడు. ఇప్పటి వరకు రూ 6 లక్షలు ఖర్చు చేశారు. ‘ఇప్పటి వరకు రూపాయి రూపాయి కూడబెట్టిన డబ్బు మొత్తం కొడుకు కోసమే ఖర్చుపెట్టాం. ఇప్పుడిక చేతిలో నయాపైసా కూడా లేదు. డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వం, దాతలు ఆదుకోవాలి’అని తిరుపతిరెడ్డి కోరారు.

# ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్‌పైనే తొలి సంతకం



కవాడిగూడ: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమని, ముస్లిం మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లపైనే కాంగ్రెస్ ప్రభుత్వం తొలి సంతకం పెడుతుందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో టీపీసీసీ మైనార్టీ విభాగం అధ్యక్షుడు అబ్దుల్ సోహైల్ ఆధ్వర్యంలో మైనార్టీ గర్జన సభ జరిగింది. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించారని గుర్తు చేశారు. ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని హామీ ఇచ్చిన టీఆర్ఎస్.. ఏడేళ్లుగా మోసం చేస్తూనే ఉందని మండిపడ్డారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన కాంగ్రెస్ పార్టీనే ముస్లింలకు అండగా నిలబడుతోందని.. వారికి రాష్ట్రపతి, ముఖ్యమంత్రి పదవులను కూడా ఇచ్చిందని రేవంత్ చెప్పారు.

త్రిపుల్ తలాక్, ఎన్నార్సీ, సీఏఏ వంటి చట్టాలను కాంగ్రెస్ వ్యతిరేకించిందని.. కానీ టీఆర్ఎస్ మాత్రం ప్రధాని నరేంద్ర మోదీకి సంపూర్ణ మద్దతు పలుకుతోందని విమర్శించారు. మోదీకి వ్యతిరేకంగా పోరాడే శక్తి ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందన్నారు. దళితబంధు పథకం తరహాలోనే ముస్లింలకు కూడా రూ.10 లక్షలు ఇవ్వాలని రేవంత్ డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికల సమయంలో ముస్లింలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని టీఆర్ఎస్ హామీ ఇచ్చిందని.. కానీ ఇప్పటికీ అమలు చేయలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్నివర్గాల ప్రజలకు లాభం చేకూరుతుందని, నిరుద్యోగుల సమస్యలు తీరుతాయని పేర్కొన్నారు.

కాంగ్రెస్‌తోనే మైనార్టీల సంక్షేమం

అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ మైనార్టీల సంక్షేమం కోసం పోరాడుతోందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లు అంజన్‌కుమార్ యాదవ్, గీతారెడ్డి, జగ్గారెడ్డి, ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ చెప్పారు. ప్రధాని మోదీ మతం పేరుతో లబ్ధి పొందుతున్నారని.. ఆయనకు సీఎం కేసీఆర్ గులాంగిరీ చేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీలు దగాపడ్డారని మండిపడ్డారు. దళితబంధు తరహాలో రాష్ట్రంలో ముస్లింలకు కూడా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్నివర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీనే శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షబ్బీర్ ఆలీ, ఫిరోజ్ ఖాన్, దాసోజ్ శ్రవణ్, మల్లు రవి తదితరులు పాల్గొన్నారు.

# 31లోగా వృద్ధాప్య పింఛన్లకు దరఖాస్తులు చేసుకోండి

హైదరాబాద్: వృద్ధాప్య పింఛన్ల అర్హత వయసును 57 ఏళ్లకు తగ్గించిన నేపథ్యంలో.. కొత్తగా పింఛన్లకు అర్హత ఉన్న వారు ఆగస్టు 31 లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం కోరింది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా మార్గదర్శకాలతో కూడిన ఉత్తర్వులు జారీ చేశారు. అర్హులైన వారంతా మీ%--%సేవ/ఈ%--%సేవ కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని సూచించారు. జిల్లాల కలెక్టర్లు, జీహెచ్ఎంసీ కమిషనర్ దరఖాస్తులను స్వీకరించి, సంబంధిత ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు. సీఎం కేసీఆర్ ఆదేశాలకు అనుగుణంగా ఈ పింఛన్లు పొందే అర్హత వయసును 65 ఏళ్ల నుంచి 57 ఏళ్లకు తగ్గించిన విషయం తెలిసిందే.



లబ్ధిదారుల ఎంపికలో పాటించాల్సిన ప్రమాణాలను ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. వయసు నిర్ధారణకు పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాలు, పాఠశాల బదిలీ సర్టిఫికెట్లు, వయసు నిర్ధారణ చేసే విద్యా సంస్థల సర్టిఫికెట్లతో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించింది. దరఖాస్తులో కులం, బ్యాంకు ఖాతా నంబర్, బ్యాంక్ పేరు, బ్రాంచి పేరు తదితర వివరాలు ఇవ్వాలని పేర్కొంది. మీ%--%సేవ/ఈ%--%సేవ కేంద్రాల్లో ఈ దరఖాస్తులకు ఎలాంటి ఫీజులు వసూలు చేయొద్దని ఈ%--%సేవ కేంద్ర కమిషనర్‌కు సూచించింది. కాగా, వృద్ధాప్య పింఛన్ల అర్హత వయసు తగ్గించినందున, అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విజ్ఞప్తి చేశారు. వృద్ధులు ఎలాంటి ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశంతోనే సీఎం కేసీఆర్ ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# వారెవ్వా రూట్.. ఒకే క్యాలండర్ ఇయర్‌లో ఐదు సెంచరీలు

లార్డ్స్: లార్డ్స్ వేదికగా టీమిండియాతో జరుగుతున్న రెండో టెస్టులో ఇంగ్లండ్ కెప్టెన్ జో రూట్ లార్డ్స్ అద్భుత సెంచరీతో మెరిశాడు. బుమ్రా వేసిన ఇన్నింగ్స్ 82వ ఓవర్ మూడో బంతికి సింగిల్ తీసిన రూట్ టెస్టు కెరీర్‌లో 22వ శతకాన్ని అందుకున్నాడు. ఈ నేపథ్యంలో రూట్ పలు రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. అంతేగాక రెండు వరుస టెస్టుల్లో సెంచరీలు సాధించి రూట్ మరో రికార్డు సాధించాడు. నాటింగ్‌హమ్ వేదికగా జరిగిన తొలి టెస్టులో రెండో ఇన్నింగ్స్‌లో రూట్(104 పరుగులు) శతకంతో మెరిసిన సంగతి తెలిసిందే.



రూట్ సెంచరీ రికార్డుల విశేషాలు:

ఒకే క్యాలండర్ ఇయర్‌లో అత్యధిక సెంచరీలు సాధించిన టెస్టు కెప్టెన్‌గా రూట్ నిలిచాడు. 2021లో రూట్ ఐదు సెంచరీలతో దుమ్మురేపాడు. ఇక గ్రహం గూచ్(1990), మైకెల్ ఆర్థర్‌టన్(1994), ఆండ్రూ స్ట్రాస్(2009)లు ఒకే క్యాలండర్ ఇయర్‌లో నాలుగేసి శతకాలు సాధించారు.

తాజా సెంచరీతో రూట్ అన్ని ఫార్మాట్లు(వన్డే, టెస్టులు) కలిపి 38 సెంచరీలు సాధించాడు. దీంతో ఇంగ్లండ్ తరపున అత్యధిక సెంచరీలు సాధించిన అలిస్టర్ కుక్ సరసన రూట్ నిలిచాడు.

ఇంగ్లండ్ తరపున అత్యధిక టెస్టు సెంచరీలు సాధించిన వారిలో రూట్(22).. ఇయాన్ బెల్, జెఫ్రీ బాయ్‌కాట్, కొలిన్ కౌడ్రే, వ్యాలీ హేమండ్‌తో సమానంగా ఉన్నాడు. ఇక 33 టెస్టు సెంచరీలతో కుక్ టాప్ స్థానంలో ఉండగా.. 23 సెంచరీలతో కెవిన్ పీటర్సన్ రెండో స్థానంలో ఉన్నాడు.

టెస్టుల్లో 9వేల పరుగుల మార్క్‌ను అందుకున్న రెండో పిన్న వయస్కుడిగా రూట్ నిలిచాడు. రూట్ 9వేల పరుగుల మార్క్‌ను అందుకోవడానికి 30 ఏళ్ల 227 రోజులు తీసుకోగా.. అలిస్టర్ కుక్ 30 ఏళ్ల 159 రోజుల్లోనే 9వేల మార్క్‌ను అందుకున్నాడు.

# రెండేళ్ల తర్వాత మళ్లీ అదే లార్డ్స్‌లో

లార్డ్స్: ఇంగ్లండ్ బ్యాట్స్‌మన్ జానీ బెయిర్ స్టో రెండేళ్ల తర్వాత ఎట్టకేలకు టెస్టుల్లో అర్ధ సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. విచిత్రమేమిటంటే.. బెయిర్ స్టో టెస్టుల్లో చివరి అర్ధ సెంచరీ నమోదు చేసింది లార్డ్స్ మైదానంలోనే. 2019లో లార్డ్స్ వేదికగా ఆసీస్‌తో జరిగిన టెస్టు మ్యాచ్‌లో బెయిర్ 52 పరుగులు చేశాడు. రెండేళ్ల తర్వాత అర్ధ సెంచరీ మార్క్‌ను అందుకోవడంతో బెయిర్ స్టో తన బ్యాట్‌ను డ్రెస్సింగ్ రూమ్ వైపు చూపిస్తూ సెలబ్రేషన్ చేసుకోవడం వైరల్‌గా మారింది. కెప్టెన్ రూట్ కూడా బెయిర్ స్టోను అభినందిస్తూ హగ్ చేసుకున్నాడు. బెయిర్ స్టో ఇంగ్లండ్ తరపున 76 టెస్టుల్లో 4307 పరుగులు, 89 వన్డేల్లో 3498 పరుగులు, 57 టీ20ల్లో 1143 పరుగులు చేశాడు



ఇక టీమిండియాతో జరుగుతున్న రెండో టెస్టు మూడో రోజు ఆటలో ఇంగ్లండ్ నిలకడగా ఆడుతుంది. లంచ్ సమయానికి ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 216 పరుగులు చేసింది. జో రూట్ 89 పరుగులతో సెంచరీకి చేరువ కాగా.. జానీ బెయిర్ [illegible] షమీ ఒక వికెట్ తీశాడు.

# జాతీయ గీతాన్ని మార్మోగించాడు




భారత్ అథ్లెట్ నీరజ్ చోప్రా టోక్యో ఒలింపిక్స్‌లో అద్భుతం చేసి చూపించాడు. స్వర్ణం గెలిచి అంతర్జాతీయ వేదికపై భారత్ త్రివర్ణ పతకాన్ని రెపరెపలాడించాడు. జావెలిన్ త్రో ఫైనల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన నీరజ్ చోప్రా ఏకంగా స్వర్ణం కొల్లగొట్టాడు. ఫైనల్లో నీరజ్ రెండో రౌండ్‌లో 87.58 మీటర్లు విసిరి సీజన్ బెస్ట్ నమోదు చేసి స్వర్ణం గెలిచి భారత్‌కు గోల్డెన్ ముగింపు ఇచ్చాడు. ఆగస్టు 15తో 75 ఏళ్ల స్వాతం?త్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న భారతావని జాతీయ గీతాన్ని జపాన్ గడ్డపై మారుమోగించాడు.

# ఒలింపిక్స్‌కు వెళ్లిన భారత బృందానికి రాష్ట్రపతి తేనీటి విందు

ఢిల్లీ: టోక్యో ఒలింపిక్స్‌కు వెళ్లిన భారత బృందానికి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రాష్ట్రపతి భవన్‌లో తేనేటి విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఒలింపిక్స్‌లో పతకాలు సాధించిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఒలింపిక్స్‌లో మీరు సాధించిన పతకాలతో 75వ స్వాతంత్ర్య వేడుకలు జరుపుకుంటున్న దేశ గౌరవాన్ని మరింత పెంచారని రామ్‌నాథ్ కోవింద్ తెలిపారు.



అనంతరం వారితో ఫోటో సెషన్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు, కేంద్ర క్రీడల శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు. కాగా టోక్యో ఒలింపిక్స్‌లో భారత్ అత్యధికంగా ఏడు పతకాలు సాధించగా.. ఇందులో ఒక స్వర్ణం, రెండు రజతాలు, నాలుగు కాంస్యాలు ఉన్నాయి.

# భారత ఆర్చర్ల స్వర్ణ సంబరం

రోక్లా (పోలెండ్): ప్రపంచ ఆర్చరీ యూత్ చాంపియన్‌షిప్‌లో భారత ఆర్చర్లు అద్భుత ప్రదర్శనతో అలరించారు. కాంపౌండ్ క్యాడెట్ పురుషులు, మహిళలు, మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్లలో కలిపి మూడు స్వర్ణాలను కైవసం చేసుకున్నారు. శనివారం జరిగిన క్యాడెట్ మహిళల ఫైనల్లో పర్ణీత్ కౌర్, ప్రియ గుర్జర్, రిద్ధి వర్షిణిలతో కూడిన భారత జట్టు 228–216తో టర్కీని ఓడించి పసిడి సొంతం చేసుకుంది. హెూరాహెూరీగా సాగిన పురుషుల టైటిల్ పోరులో కుశాల్ దలాల్, సాహిల్ చౌదరి, నితిన్ అపార్‌లతో కూడిన భారత బృందం 233–231తో అమెరికాను ఓడించి విజేతగా నిలిచింది. మిక్స్‌డ్ ఫైనల్లో ప్రియ–కుశాల్ జంట 155–152తో అమెరికా జోడీని చిత్తుచేసి స్వర్ణం అందుకుంది. కాగా, భారత బాలికల జట్టు, మిక్స్‌డ్ టీమ్ అండర్–18 విభాగం క్వాలిఫికేషన్ దశలో రెండు వరల్డ్ రికార్డులను నమోదు చేశాయి.



**BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM-XII ADDL. CHIEF JUDGE: CCC, AT: SECUNDERABAD**
**O.P. NO: 520 OF 2019**

**BETWEEN:**
Mr. Nagamuthu Karunanithi @ N Karunanithi @ Karunanidhi
**... Petitioner**
**AND**
Sri Gaddam Narsa Reddy @ G Narsa Reddy & Others
**.... Respondents**

**To**
1. Smt. Renuka Bandi W/o Venkat Santosh, (owner of the Crime Vehicle)
R/o. Plot No 184, Teachers Colony,
Near Global School, Adilabad,
Adilabad Dist. T.S. - 504 101

**NOTICE**
Please take notice that the above matter the Petitioner had filed a case against you (Respondent No 2) for compensation of Rs. 5,00,000/- and the same is posted for your appearance on 15-09-2021.
You are advised to appear on15-09-2021 at about 10.30 a.m. Before the said Court either in person or through an Advocate failing, which the case will be decided ex-parte.

**BY ORDER OF THE COURT**
**K.S. Babu Rao,**
**Advocate,**
**Counsel for Petitioner**
**Off: ## 1-10-104/5/15, Mayuri Marg, Begumpet,**
**Hyderabad - 16**
**Cell: 9849531963**
**At: Secunderabad**
**Date: 13-08-2021.**

**IN THE COURT OF THE HON'BLE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL - CUM- XII ADDL. CHIEF JUDGE:: CITY CIVI AT SECUNDERABAD::**
**O.P. NO. 394 OF 2020**

**BETWEEN:**
Sri.Chekuri Nagaraju
**... Petitioner**
**AND**
The Regional Manager, T.S.R.T.C, Jubilee Bus Station, Secunderabad and Another
**... Respondents**
Sri.G.Sudhakar Reddy, S/o.Kista Reddy, Aged:40 Years, Occ:Driver, R/o.H.No.3-7-149, Kotagally, Nizamabad - 503 001.
**...Respondent No.2**

Please take notice that the above Petitioner has filed the above case for compensation of Rs.20,00,000/- against the Respondents. The Hon'ble Court has ordered a Publication against you for service of summons by way of Paper Publication. Therefore, you are hereby directed to appear before the said Court on 15-09-2021 at 10.30 A.M. personally or through an Advocate, failing which the matter will be heard in your absence.

